


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 22 ఫిబ్రవరి 2026 5 పేజీలు




## కామారెడ్డి అభివృద్ధికి
# ఏమి చేయని వ్యక్తి షబ్బీర్ అలీ

**- నిజాయితీ నిరూపించుకునే వరకు ఊరుకోను**

**- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ఖాదీ అంటే కలెక్షన్లు కాదు సర్వీస్ అనే దిశగా నేను పని చేస్తున్నాని ఎమ్మెల్యే తెలిపారు. తాను లెటర్లు రాస్తే వచ్చిన నిధులను తానే తెచ్చామని చెప్పుకుంటూ ఇంచార్జీ మంత్రిని తీసుకు వచ్చి షబ్బీర్ అలీ ప్రారంభోత్సవాలు చేస్తున్నాడన్నారు. గత రెండు ఏళ్లుగా కామారెడ్డి నియోజకవర్గంలో తాను ఏమి మాట్లాడకుండా ఉంటే ఈ నియోజకవర్గానికి నవాబులాగా షబ్బీర్ అలీ చెలాయిస్తున్నారన్నారు. ఎదుటి వాళ్ల బూతులు మాట్లాడే స్థాయికి నీ ప్రవర్తన మారిందని ప్రభుత్వ కళాశాలకు చెందిన భూములను లీస్‌కు ఇవ్వడం (మిగతా 2లో)



## బాన్సువాడ ఘటనపై
# 12 మంది అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**- పట్టణంలో పరిస్థితి ప్రశాంతం - శాంతిభద్రతల పరిరక్షణే ముఖ్యం**

**- మతసామరస్యానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు!**

**- విద్వేషం చిమ్మితే కటకటాలే సోషల్ మీడియాపై ' పోలీస్ డేగకన్ను'!**

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుక్రవారం రిలియన్స్ మార్ట్ వద్ద జరిగిన సంఘటనతో పాటు ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడిన ఘటనపై ఇప్పటికే కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న వారిలో 12 మందిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచాం. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.ఒక చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని కొందరు గుంపులుగా ఏర్పడి, శాంతియుతంగా ఉన్న పట్టణంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, గుంపులలో కొందరు రాళ్లు విసరడం వలన గాయాలు సంభవించాయని ఎస్పీ చెప్పారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని ఆయన హెచ్చరించారు. ఇకపై ఎవరైనా మతవిద్వేషాలను ప్రేరేపించేలా లేదా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునేలా ప్రవర్తించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని, విద్వేషాలను ప్రేరేపించే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని (మిగతా 2లో)



## పదవ తరగతి వార్షిక పరీక్షలు
# ప్రశాంత వాతావరణంలో జరగాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

**- చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకం**

**- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

2లో




## కామారెడ్డికి వచ్చేందుకు
# బీజేపీ నేతల యత్నం..

**- ఎక్కడికక్కడ అడ్డుకుంటున్న పోలీసులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిలో ఎమ్మెల్యే కేవీఆర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్అలీ మధ్య ఆరోపణలు.. ప్రత్యారోపణలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. స్థానికంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయమై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మూడు రోజులుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఉన్నారు. తాజాగా శనివారం స్థానిక శిశు మందిర్ వద్ద కలుద్దామని సవాల్ విసురుకున్నారు. దీంతో పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యేకు మద్దతుగా బీజేపీ నేతలు కామారెడ్డి పట్టణానికి రావాలని నిర్ణయించారు. అయితే జిల్లాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల క్రమంలో (మిగతా 2లో)







## నిజామాబాదులో శాంతి కమిటీ సమావేశం
# నిర్వహించిన పోలీస్ కమీషనర్



**- సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదు**

**- ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని అన్నీ మతాల పెద్దలతో శాంతి కమిటీ సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య (మిగతా 2లో)

# కామారెడ్డి అభివృద్ధికి ఏమి చేయని వ్యక్తి షబ్బీర్ అలీ

**(మొదటి పేజి తరువాయి)**

ద్వారా ప్రభుత్వ కళాశాలకు ఆ స్థలాల కిరాయిలు వస్తున్నాయన్నారు.కళాశాల భూములకు సంబంధించి ఓ కాంగ్రెస్ నాయకుడు చేసిన విమర్శలకు అతన్ని ప్రభుత్వ కళాశాల వద్దకు చర్చకు రమ్మంటే కాంగ్రెస్ నాయకులు వందల సంఖ్యలో వచ్చి నా క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించారనినేను చేసిన సవాల్ కు ఉదయం ప్రభుత్వ కళాశాల వద్దకు వద్దామంటే కామారెడ్డి శాంతి భద్రతల దృష్ట నన్ను బయటకి రావద్దంటే వారికి సహకరించి నేను బయటకు రాలేదన్నారు. గతంలో ఎన్నిసార్లు పోటీ చేసినా, ఎక్కడ పోటీ ఓటమిపాలైన షబ్బీర్ అలీ అవినీతి బాగోతం గురించి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి చెప్పడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుండి భరించే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వ కళాశాల ఆస్తుల విషయంలో తాను ఏమైనా అవినీతి చేసినట్టు డాక్యుమెట్స్ ప్రూఫ్స్ తో నిరూపిస్తే జిల్లా కలెక్టర్ ఉండి శాసన సభ స్పీకర్ సలహాతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డి ప్రభుత్వ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయాలని నేను మా నాన్నతో అప్పటి ముఖ్యమంతి రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడినా అప్పుడు ఈ షబ్బీర్ అలీ మంత్రి హోదాలో ఉండి కూడా కామారెడ్డికి ఏమి చేయని వ్యక్తి అన్నారు. తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని తెలిపారు. వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తా మీరు అసలైన నాయకులైతే ఆ రోజు వచ్చి నా తప్పు నిరూపించి మొగోళ్ళు అనిపించుకోవాలన్నారు.మా కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో నా నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. సినిమా ఇప్పుడే మొదలైంది ట్రైలర్ మాత్రమే వదిలామన్నారు. కార్యకర్తలను ఎవరిని రావొద్దంటేనే ఇలా ఉందని కార్యకర్తలు అందరినీ పిలుపునిస్తే ఏ స్థాయిలో ఉంటుందో తెలుసా..అని ప్రశ్నించారు. ఇక నుంచి గ్రామాలలో తిరుగుతా ఎవరొస్తారు రండి, ఎవరు అడ్డుకుంటారో అడ్డుకోండి అన్నారు. నాతో వచ్చేవారు వస్తారని తెలిపారు. నేను ఏ తప్పు చేయలేదని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపాలిటీలో తప్పు జరగకుండా చూస్తానని చెప్పానన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ కలిసి మున్సిపాలిటీ కైవసం చేసుకున్నాయన్నారు. తప్పు జరగకుండా చూస్తానన్నందుకే అక్కస్సుతో నాపై ఈరోజు దాడికి దిగారూ

# బాన్సువాడ ఘటనపై 12 మంది అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**(మొదటి పేజి తరువాయి)**

తేల్చి చెప్పారు.బాన్సువాడ పట్టణంలో ప్రస్తుతం పూర్తిగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా తమ దైనందిన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అ దేవిధంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ లో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ఆడియోలు, వీడియోలు లేదా సందేశాలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం, అలాగే వాట్సాప్ గ్రూప్ నిర్వాహకులను బాధ్యులుగా పరిగణిస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అసత్య ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి మత సామరస్యాన్ని కాపాడాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు.గత కొన్ని రోజులుగా కామారెడ్డి ప్రాంతంలో కాంగ్రెస్ బీజేపీ నాయకుల మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిశు మందిర్ భూముల విషయంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు జరిగాయి.ఈ నేపథ్యంలో, నేడు ఉదయం 11 గంటల సమయంలో పోసానిపేట గ్రామానికి చెందిన గిరెడ్డి మహేందర్ రెడ్డి (టాటా పంచ్, నంబర్ టీఎస్ 07సి 5826) కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వైపు అతివేగంగా కారు నడుపుతూ, పోలీస్ సిబ్బంది ఆపడానికి ప్రయత్నించినప్పటికీ తన కారు ఆపకుండా వెళ్లడం జరిగింది. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించబడింది. పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి, నేరస్థుడైన గిరెడ్డి మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇట్టి నిందితుడు గతంలో కూడా క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నట్టు పోలీసులు గుర్తించారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరెండెంట్లు, శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ఒత్తిడిలేకుండ పరీక్షలు రాయడానికి అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.చీఫ్ సూపరెండెంట్లు నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 14 వ తేదీ నుండి ఎప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందుగానే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు .ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను పరీక్షా కేంద్రాల్లో నియమించి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ,విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. గతం లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండజాగ్రత్త వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అసిస్టెంట్ కమిషనర్ బలరాం, డీసీఈబీ సెక్రటరీ ఎన్.లింగం, సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా ఆర్యవైశ్యుడి నియామకం పై హర్షం

**సూర్య వేల్పూర్**

మెట్పల్లి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ మైలవరం లింబాద్రి నియామకం పట్ల పడగల్ గ్రామ ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలవడానికి వెళ్లిన సంఘ సభ్యులు మెట్పల్లి లో ఆయనను సన్మానించారు. వేల్పూర్ మండల అధ్యక్షుడు భానుచందర్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు రాజకీయంగా మరి అన్ని రంగాలలో ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు నోముల సతీష్ మండల కార్యదర్శి ఉత్తూరు దరి ,రాకేష్ , రాజు, శరత్, తదితరులు ఉన్నారు.



## కామారెడ్డికి వచ్చేందుకు బీజేపీ నేతల యత్నం..

**(మొదటి పేజి తరువాయి)**

పోలీసులు అప్రమత్తమయ్యారు. కామారెడ్డికి బయ లుదేరిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేసినట్లుగా తెలుస్తోంది. అలాగే నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణను భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మిగతా నాయకులు కూడా కామారెడ్డికి రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కామారెడ్డిలో ఏం జరగబోతుంది అనేది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కామారెడ్డికి రాని పక్షంలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి సాయంత్రం 4 గంటలకు మీడియాతో మాట్లాడే అవకాశాలు ఉన్నాయి. ఎమ్మెల్యే కేవీఆర్?కు మద్దతుగా మాట్లాడేందుకు హైదరాబాద్? నుంచి ఎమ్మెల్యే రాకేష్?రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి కామారెడ్డికి బయలు దేరారు. దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని మేడ్చల్? వద్ద అడ్డుకున్నారు. కామారెడ్డికి వెళ్తే ఉద్రిక్త పరిస్థితులు మరింత పెరిగే అవకాశం ఉంటుందని పోలీసులు వారికి నచ్చజెప్పారు. అనంతరం వారిని అక్కడి నుంచి తరలించారు.

## నిజామాబాదు లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్

**(మొదటి పేజి తరువాయి)**

ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో ఇప్పుడు రాబోయేటటువంటి ఉగాది , హోలీ , రంజాన్ మాసలను దృష్టిలో పెట్టుకొని ఈ శాంతి కమిటీ సమావేశం నర్వహించడం జరుగుతుంది అని, అన్నీ మతాల పండుగలను ప్రతీ ఒక్కరూ శాంతియుతంగా నిర్వహించు కోవాలని తెలిపారు. రంజాన్ మాసం (2026) ప్రారంభం కావడంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం హిందూ, ముస్లిం మత పెద్దలు మరియు ఇతర సామాజిక ప్రతినిధుల తో నిజామాబాద్ జిల్లా గంగా–జమునా తెహజీబ్‌కు ప్రతీక అని , అన్ని మతాల వారు సోదరభావంతో ఉండాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రత , ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఈ పండుగ వేళ అందరూ శాంతియుతంగా సహకరించాలని కోరారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని లేదా డయల్ 100 ను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో పాల్గొన్న మత పెద్దల మాటను మీ కాలనీలలో ఉండే ప్రజలు వింటారు కావున మీరు తెలిపే ప్రతి విషయము సమ్యమానంగా ఉండే విధంగా తెలియజేయాలని తెలిపారు. నిజామాబాద్‌లో శాంతిభద్రతల కోసం తీసుకుంటున్న ఇతర చర్యల గురించి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ( అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాదు, ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ ఏసిపిలు ప్రకాష్ , శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి , మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , సిఐలు, జిల్లా లోని అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం..

**- ఆందోళనలో వాహనదారులు..**

**- రోడ్డు భవనాల శాఖ అధికారులు ఎక్కడ ?**

**సూర్య నవీపేట్**



నిజామాబాద్ బాసర ప్రధాన రహదారి అభంగపట్నం బస్టాండ్ సమీపంలో, అబ్బాపూర్(ఎం) జగ్గారావు ఫారం గ్రామాల మధ్య ఆర్ అండ్ బి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న కాలిపోయిన చెట్లు ప్రమాదకరంగా మారి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి. దీంతో రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. కాలిపోయిన వృక్షాలు రహదారిపై కూలితే గాని పట్టించుకోరా అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం మొదలు కావడం వల్ల ఈదురు గాలులు వీచే అవకాశాలు మెండుగా ఉండటంతో చెట్లు ఏ క్షణమైన కూలవచ్చు ఇప్పటికైనా రోడ్డు, భవనాల శాఖ అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఎప్పుడు ప్రయాణికులు, వాహనాలతో రద్దీగా ఉండే నిజామాబాద్ బాసర ప్రధాన రహదారి పై జగ్గారావు ఫారం నుండి అభంగపట్నం గ్రామాల మధ్య కాలిన చెట్లు కూలి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి పర్యావరణ పరిరక్షణకు నష్టం కలిగించే విధంగా చెట్లు కాలిపోవడానికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి హేయమైన చర్య

## - మాజీ ఎమ్మెల్యే ఏండల లక్ష్మీనారాయణ

**సూర్య- బిక్కనూర్**



జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై షబ్బీర్ అలీ అనుచరుడు మహేందర్ రెడ్డి దాడి చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అని, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ ఆరోపించారు. శనివారం కామారెడ్డి, బాన్సువాడ పట్టణాలలో జరిగిన అవాంఛనీయ ఘటనల నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు బయలుదేరిన ఎండల లక్ష్మీనారాయణ ను స్థానిక పోలీసులు టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో ఓడిపోయిన వ్యక్తి పెత్తనం చేస్తానంటే కుదరదని, ప్రజాస్వామ్యంలో గెలిచిన అభ్యర్థి చేసే అభివృద్ధి పనులకు ఓడిన అభ్యర్థులు సహకారం అందించాల్సింది పోయి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పైకి షబ్బీర్ అలీ తన అనుచరులను దాడులకు పంపడం సిగ్గుచేటన్నారు. షబ్బీర్ అలీ హయాంలో కత్తిపోట్ల ఘటన జిల్లా ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. అలాగే బాన్సువాడ పట్టణంలో శుక్రవారం రాత్రి మార్ట్ లో పనిచేస్తున్న యువతి భక్తి గీతాలు పెడితే ముజాహిద్ అనే వ్యక్తి యువతిని వేధించడమే కాకుండా, ఓ వర్గానికి చెందిన వందలాది మందిని తీసుకువచ్చి దాడులు చేయడం ఇంతవరకు సబబు అని, నిందితుడు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నాడని, దాడి ఘటనపై సి సి ఫుటేజ్ ఆధారంగా సమగ్ర విచారణ జరిపించి ముజయిత్ తో పాటు అతని వెనుక ఎంతటి వారు ఉన్నా కఠినంగా శిక్షించాలని, లేనిచో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎండల లక్ష్మీనారాయణ వెంట మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి రెడ్డిగారి రమేష్ రెడ్డి, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నాగపూర్ లో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ...పిల్లల యొక్క అభివృద్ధి కొరకు వారి పైన ఎటువంటి హింసకి గురి కాకుండా చూడాలని తెలియజేయడం ,చట్టం కల్పించిన నాలుగు హక్కుల్ని కాపాడాలని శారీరక మానసిక హింసక గురి కాకుండా ప్రతి పిల్లలు ఆరోగ్యంగా ఆహ్లాదంగా ఏద గడానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని కమిటీని కోరడం జరిగింది అన్నారు,తదనంతరం సీమంతం నిర్వహించి 1000 డేస్ గోల్డెన్ డేస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది ఆ తర్వాత ఏఎల్ఎంఎస్ఈ కమిటీ ఏర్పాటు చేసి కమిటీ మద్దతు ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, బొమ్మిడిత నరేష్, ఓరుగంటి నవత సంపత్, రుక్సానా బేగం, పంచాయతీ కార్యదర్శి వికాస్, ఎంపి యు పి ఎస్ ప్రధానోపాధ్యాయులు రవి, అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, శ్యామల పాల్గొన్నారు.

## పసుపు బాలాజీ 19వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు జాతర

**సూర్య వేల్పూర్**





వేల్పూర్ మండలం కుకునూరు గ్రామంలోని పసుపు బాలాజీ 19వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అయిన శనివారం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుణ్యా వచనము, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, బలిహరణం, సాయంత్రం సుహాసినిలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు.ప్రతి ఏటా ఉత్సవ కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఉత్సావిగ్రహాల ఊరేగింపు అనంతరం మిగిలిన కార్యక్రమాలను ఘనంగా జరిపించారు. నేడు అనగా 22న మూలమంత్ర భావనము, నిత్య హోమము, సుదర్శన ప్రతిష్ఠ, అనంతరం ఉదయం 10 గంటలకు వెంకటేశ్వర స్వామి కళ్యాణము, మరల 11 .25 నిమిషాలకు నిత్య హోమము, రత హోమము, రతబలి, రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 23వ తేదీన అనగా సోమవారం సుదర్శన నరసింహ చక్రతీర్థం, మహా పూర్ణాహుతి సామూహిక సత్యనారాయణ వ్రతములు చేయనున్నట్లు తెలిపారు. తిరిగి సాయంత్రం పుష్పయాగము ఏకాంతసేవ పండిత సత్కారము, మరియు మహా ఆశీర్వచనము, తీర్థప్రసాద వితరణ, కార్యక్రమాలు జరుగుతాయని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఇట్టి జాతరకు గ్రామం నుండే కాకుండా మండలంలోని నలు మూలల నుండి ప్రజలు హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్దలు ఎంతో సంబరంగా జాతర కార్యక్రమాన్ని సందడిగా చేసుకుంటారు. అలాగే శనివారం ఆదివారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## రాజంపేటలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

**సూర్య రాజంపేట**



అంగన్వాడీలు, పాఠశాలలో నాణ్య త పరిశీలన రాజం పేట మండల కేంద్రంలోని 04 అంగన్వాడి కేంద్రం, హరిజనవాడ అంగన్వాడి కేంద్రం అలాగే జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలను తహసీల్దార్ జానకి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు, గర్భిణీ లు బాలింతల వివరాలను హాజరు రిజిస్టర్లలో పరిశీలించారు. పిల్లల కు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత, గుడ్లు, పాలు మరియు ఇతర సరఫరాల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న ఆహారం, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ, పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు..

## నూతన బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే గ్రామంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి సర్పంచ్ దొల్ల రమేష్ రెడ్డి భూమి పూజ చేశారు. నల్లమల గంగారెడ్డి దొల్ల సత్యం జ్ఞాపకార్థం రమేష్ రెడ్డి నల్ల గౌతంరెడ్డిలు ఇట్టి బస్టాండ్ తమ సొంత డబ్బులతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మోతే లో బస్ స్టాప్ నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవద్దు

**సూర్య- బిక్కనూర్**



ప్రజలకు హాని కలిగించే ఫార్మా కంపెనీలకు అనుమతి ఇవ్వవద్దని మండలంలోని అయ్యవారిపల్లి పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం గ్రామంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేశారు. పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాల సత్యం, ఉపసర్పంచ్ స్వామి,వీడీసీ ప్రెసిడెంట్ నర్సింలు,గ్రామ నాయకులు రాజేందర్, యాదగిరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు ఉన్నారు

## ప్రకృతి వ్యవసాయం సహజ సాగు విధానంపై అవగాహన శిక్షణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం కొత్త పల్లి గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయం సహజ సాగు విధానంపై అవగాహన కార్య క్రమాన్ని మండల వ్యవసాయ అధికారి బి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్ ఎం ఎన్ ఎఫ్ పథకం కింద కొత్తపల్లి గ్రామంలో 125 మంది రైతులు 125 ఎకరాలలో సేంద్రియ వ్యవసాయానికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దీనికిగాను ఈ పథకం పై రైతులకు ప్రకృతి వ్య వసాయం చేయు విధానము వివిధ ప్రకృతి వ్యవసాయ సేంద్రియ పద్ధతులు రైతులకు ఈ పథకం ద్వారా అందిస్తున్న ఇన్పుట్ సబ్సిడీలు అవగాహన కల్పించడం జరిగింది. రసాయన ఎరువులు పురుగుల మందులు వాడ కుండా పూర్తిగా సేంద్రియ పదార్థాలు ఉపయోగించి రైతులు సాగు చేసి నాణ్యమైన ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తులను సాధించి భూమి సారవ ంతన్ని ప్రకృతిని కాపాడి వ్యవసాయం చేసే మంచి సేద్యమైన దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా రైతులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ ,ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి ,కిసాన్ సెల్ అధ్యక్షులు టక్కరి గంగాధర్, ఏవో స్నేహ శ్రీ ,కృషి సంఘ సభ్యులు శృతి, సంపూర్ణ ,మరియు సుస్థిర వ్యవసాయం కేంద్రం అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీఎం కప్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు కాకతీయ విద్యార్థిని ఆదిత్రి

**సూర్య ఇందూర్.**




నిజామాబాద్ కాకతీయ విద్య సంస్థ కు చెందిన ఆవుసుల ఆదిత్రి సీఎం క రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు డైరెక్టర్ ఎన్ఎ. రజినీకాంత్ ఎన్ఎ. తేజస్విని, ప్రిన్సిపాల్ నటరాజ్ తెలిపారు. ఈ నెల 20నుం-24వరకు హైదరాబాద్ లో జరిగే పోటీల్లో పాల్గొననున్న ఆదిత్రి కి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆదిత్రి తల్లిదండ్రులు ఆవుసుల శ్రీకాంత్,ఆవుసుల సరిత తన కూతురు ని అభినందించారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ శ్రీలత, వాలీబాల్ కో-సూరజ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక నిలువలు సీజ్, కార్యాలయానికి తరలింపు

**సూర్య రెంజల్**



అక్రమంగా నిల్వచేసిన ఇసుకను సీజ్ చేసినట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని పేపర్ మిల్ గ్రామ శివారులో అక్రమంగా నిలువలు చేసిన 26 ట్రాక్టర్ల ఇసుకను వాగు నుంచి తీసుకువచ్చి గ్రామపంచాయతీ కార్యాలయ శివారులో నిలువలు చేశారని తెలియడంతో సీజ్ చేసినట్లు తాహసిల్దార్ తెలిపారు.సీజ్ చేసిన ఇసుక నిల్వలను పోలీస్ సహకారంతో అక్కడి నుండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంకు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేపట్టిన ట్లయితే క్రిమినల్ కేసులు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపట్టిన యాప్ ద్వారా ఇసుకను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ తరలింపులో పోలీసులు, రెవెన్యూ,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఫోన్ యాప్ ద్వారా ఆన్ లైన్ సిస్టమ్ బంద్ చేసి, రైతులకు పాత పద్ధతి లోనే యూరియా సప్లై చేయాలి

### - AIK మీా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

**సూర్య ఇందూర్**

యూరియా పంపిణీలో ఫోన్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సిస్టమ్ ఆప్ చేసి పాత పద్ధతిలో రైతులకు యూరియా అందజేయాలని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం లోని అధికారి సౌమ్య గారికి AIKమీా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడు తు జిల్లాలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తుంది. యూరియా కొరకు రైతులు ఇబ్బందులు, తిప్పలు పడుతున్నారు అని వారన్నారు . ప్రభుత్వం తీసుకోవచ్చిన స్మార్ట్ ఫోన్,పెద్దఫోన్‌లో యాప్ ద్వారా యూరియాను ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోమని చెబుతున్న అధికారులు అందరికి పెద్దఫోను ఎక్కడివి అని వారు ప్రశ్నించారు. రైతులకి చిన్న ఫోన్లు ఉన్నాయి. పెద్ద ఫోన్‌తో బుక్ చేసుకొందామన్న అన్ని భూములు ఆన్‌లైన్ లొ ఎక్కలేవు. అందు వల్ల ఉన్న ఫోన్‌లకు భూమి చుయించదు. ఒక వేళ జిల్లాలో ఎక్కడైన ఆన్‌లైన్ బుక్ చేసుకున్న



రైతులు సొసైటీలు, పంపిణీ కేంద్రాల వద్ద వెళ్లేలోపు స్టాక్ చూపించిన బస్తాల స్థానంలో 0 చూయిస్తుంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రని వారు అన్నారు.. అంత దూరం అవస్థ పడి వెల్లిన రైతులకు నిరాశ మిగులుతుంది. స్థానిక ంగా వుండే రైతుకు సమాచారం తెలిసిన వెంటనే బుక్ చేసుకోవడం తెలియక యూరియా దొరక డం లేదు. ముందుగా ఏ మండలం ఏ సొసైటీ పరిధిలో ఉన్న స్థానికంగా ఉన్న రైతులకు అదె విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వర న్నారు.యూరియా స్టాకు చూయించిన కేంద్రంలో పట్టుమని 10 నిమిషాలు కూడా యూరియా బస్తాలు ఉండడంలేదు. అయిపోయి ఒదని బస్తాలు 0 చూయిస్తుంది. దీనివల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నిరాశతో ఇంటికి వెనుదిరుగుతున్నారు అని వరన్నారు .రైతుకు ఈ సమయంలోనే యూరియా అత్యంత అవసరం కావున ప్రభుత్వం ముందుగా తగినంత యూరి యాను జిల్లాకు తెప్పించాలని అడిగిన రైతులకు సరిపడ అందజేయాలి. ఈ కొత్తపద్ధతి ఫోన్ యాప్ ఆన్‌లైన్ బుకింగ్ సిస్టమ్ వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నందున దానిని వెంటనే ఆపివేయాలని వారు ప్రభుత్వని డిమాండ్ చేశారు.పాతపద్ధతిలో రైతులకు పాస్‌బుక్ ద్వారా యూరియాను అందజేయాలి, కౌలు రైతులకు కూడా గ్రామా కార్యదర్శి ధృవీకరణ పత్రం ద్వారా అందజేయాలని వారు ప్రభుత్వని కోరా రు. ఈ కార్యక్రమం దేశటి సాయిరెడ్డి ప్రధాన కార్యదర్శి ఏ.చిన్నయ్య వి.సాయిలు, శంకర్ దేవన్,v గంగారాం,కే.గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలపై ప్రభుత్వాన్ని నిలదీయండి

**సూర్య- బిక్కనూర్**

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ కాంగ్రెస్ నాయకులకు హితువు పలికాడు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, మున్సిపల్ ఎన్నికలకు ముందు ఎన్నికలు కాగానే రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిలదీయాలని, ఎమ్మెల్యే వెంకటర మణారెడ్డి తన సొంత నిధులతో చేపడతానని ఇచ్చిన హామీలను అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డికి భయపడి షబ్బీర్ అలీ కామారెడ్డి నుండి నిజామాబాద్ కు పారిపో యాడని, ఇద్దరూ ముఖ్యమంత్రులను ఓడించిన ఘనత వెంకటరమణారెడ్డికి దక్కుతుందని, అలాంటి వ్యక్తిని విమర్శించడం మానుకోవాలని లేనిచో పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్,పొన్నాల రంజిత్ కుమార్, జిల్లా కోశాధికారి రెడ్డిగారి రమేష్ రెడ్డి,పిట్ల రాజయ్య,పైడి రాజశేఖర్ రెడ్డి, విలేజ్ అధ్యక్షులు గొల్లపల్లి అనిల్ కుమార్,రాజయ్య,ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,అరిగే నర్సింలు,మల్లేష్ రెడ్డి,నర్సారెడ్డి, గంగల సురేష్,మల్లారెడ్డి,బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఉపాధి పథకంపై సామాజిక తనిఖీ

**సూర్య మాక్లూర్**




ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో జరిగిన పనులపై క్షేత్రస్థా యిలో సామాజిక తనిఖీ బృందం పారదర్శకంగా తనిఖీలు చేపట్టడం ఎంపీడీవో బ్రహ్మానందం తెలిపారు.శనివారము మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు,డీపీఆర్వో సామాజిక బృందం సమావేశం నిర్వహించింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పీడీ డీఆర్డీవో సాయగౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథక ంలో 30 గ్రామ పంచాయతీలో చేపట్టిన వేద పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు చెప్పారు.కొన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీలో అవినీతి జరగగా వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.సమావేశంలో ఉపాధి హామీ కూలీలు లేకుండానే సభ నిర్వహించడం పట్ల అనుమానాలకు తావిస్తుంది.కుర్చీలు లేకపోవడంతో సెక్రెట్రీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు బయట ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ బాలు, డిఆర్పీ ఆమ్స్ శ్రీనివాస రావు,జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణ, సూపరింటెం డెంట్ శ్రీనివాస్ చారి,ఎంపీడీవో బ్రహ్మానందం,ఇంచార్జి ఏపీఓ విశ్వనాథ్, సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాన్యులకు పదవులు

### - నిజామాబాద్ మేయర్

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాన్య కార్యకర్తలకు పదవులు లభిస్తాయని, నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ చెప్పారు. శనివారం తన తల్లిగారి ఊరైన మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి వచ్చి పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా టీపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్,వి డి సి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ తక్కల బాపురెడ్డి,వార్డు సభ్యులు తేలు భవాని,ధర్మ స్వామి,శశి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షు డు శ్రీరామ్ వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్ సేనారెడ్డి, కార్యకర్తలు గంగాధర్ రమేష్,కూతురు రవి గంగారెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి సాయితేజ, సోహిల్ తదితరులు పాల్గొన్నారు

## నూతన చట్టాలు/ముద్దాయిలకు శిక్ష పడేటట్లు న్యాయసలహాలు అందించిన ఇంచార్జీ డిప్యూటీ డైరెక్టర్ జి. రామకృష్ణ

**సూర్య ఇందూర్**



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సాంబశివ రెడ్డి ఆదేశాల మేర కు ఇంచార్జీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి. రామ కృష్ణ నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఆర్గనైజింగ్ కేసుల గురించి క్లుప్తంగా వివరించారు. కొత్తగా వచ్చిన దీమీా చట్టం గురించి, నేరస్తులను విచారించి ఏ విధంగా శిక్షపడేటట్లు చూపవలసిన మార్గాలు గురించి తెలిపారు. ఎట్టి పరిస్థితిలోనైనా నేరస్తులను శిక్షపడేటట్లు చూడాలని తెలిపినారు ఇట్టి సమావేశంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. నర్సిం హారెడ్డి గారు మారక ద్రవ్యాల నిరోదక చట్టం గురించి వివరంగా తెలి పారు.ఈ సమావేశంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పీసు రాజేశ్వర్ రెడ్డి, బంటు వసంత్, జి. రామకృష్ణ, జి. నర్సింహారెడ్డి, యం. రాజారెడ్డి, బి. వసంత్, సిహెచ్. వి. హన్మంద్రావు, దయాకర్ గౌడ్, సోమ లింగాగౌడ్, ముస్కు గంగారెడ్డి, బూసారపు రాజేష్ గౌడ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు. ఆర్మూర్ ఎపిపి జి. రామకృష్ణ అధ్యక్షత వహించారు.

## ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసిన రాజంపేట మండల సర్పంచులు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల సర్పం చులు సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఐదు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. గ్రామాభివృద్ధి, పంచాయతీ పరిపాలన, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై వారికి విస్తృత అవగాహన కల్పించారు. శిక్షణలో గ్రామ స్థాయిలో పార దర్శకతతో పాటు బాధ్యతాయుత పాలన అవసరమని నిపుణులు వివరి ంచారు. ప్రజల సమ స్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపించడం సర్పంచ్‌ల ముఖ్య బాధ్యత అని సూచించారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పం చులు తమ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నగర మేయర్ కు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ మేయర్ గా ఎన్నికై తొలిసారి మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి వచ్చిన కార్పొరేషన్ మేయర్ ఉమారాణి రమేష్ దంపతులను శనివారం ముదిరాజ్ సంఘ జిల్లా అధ్యక్షుడు గజ్జల బిక్షపతి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అంతకుముందు గ్రామంలో ఉన్న పెద్దమ్మ ఆలయంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంద రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ముదిరాజు మహిళకు నగర మేయర్ పదవి లభించిందని, నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్,రామేశ్వర్ పల్లి, గ్రామ సర్పంచ్ రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్,ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు

## ఎస్సి కాలని బోరు వేయించిన సర్పంచ్

**బాల్కొండ / మెండోరా**



మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామం లోని ఎస్సి కాలనిలో వేసవి కాలంలో నీటి ఏద్దాడి ఏర్పడకుండా నూతన బోరు వేయింఛీ మోటర్ ఏర్పాటు చేసారు,త్రగు నీటి సదుపాయం ఏర్పాటు చెయ్యడంతో కాలనీ వాసాలు హర్శ్యం వ్యక్తం చేసారు ఈ కార్యక్ర మంలో సర్పంచ్ నూతిపల్లి శ్రీనివాస్ రెడ్డీ, వార్డు సభ్యులు జక్కుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ స్క్వాష్ పోటీలకు యానంపల్లి యువకుడు ఎంపిక

**సూర్య డిచిపల్లి**



రేపటి నుండి హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి స్క్వాష్ పోటీలకు బి.దీపక్ కుమార్ ఎంపికయ్యాడని పీడీ రాములరెడ్డి గారు తెలిపారు. దీపక్ ప్రస్తుతం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఇంటర్నేషనల్ స్కూల్ లో స్క్వాష్ కోచ్ గా విధులు నిర్వహిస్తున్నాడు.మొదటి సారిగా మన నిజామాబాద్ నుండి స్క్వాష్ ఆటలో రాష్ట్రస్థాయికి ఎంపిక అయిన ందున వీరిని నిజామాబాద్ జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, యానం పల్లి సర్పంచ్ తోట భాస్కర్, ఉపసర్పంచ్ బెడద కరుణాకర్ మరియు వీడీసీ బృందం,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి. భోగ భండార్

**సూర్య డిచిపల్లి**

సూర్య డిచ్ పల్లి మండలం లో ఘనంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి. భోగ భండార్ కార్యక్రమంలి నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలో శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి భోగి బండార్ కార్యక్రమం పాల్గొన్న నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ భూపతిరెడ్డి. నిజాంబాద్ రూరల్ నియోజకవర్గ బంజారాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎలాంటి అవసరంపని ఉన్న కలవాలని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రెడ్డి అన్నారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని కమలాపూర్ రోడ్డు నడిపెల్లి శివారు లో శ్రీసంత్ సేవలాల్ 287వ,జయంతి నీ అధికారికంగానిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన నిజాంబాద్ రూరల్ శాసన డాక్టర్ భూపతి రెడ్డి. అనంతరం శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ పూజ భోగి బండర్ కార్యక్రమం లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల



సంక్షేమం కొరకు గిరిజనుల సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడుతుందని అన్నారు. బంజారాల సౌకర్యార్థం జిల్లాకు సంబంధించి బంజారా భవన్ నిర్మాణం కొరకు సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ను డిచ్పల్లి మండలం నడిపెల్లి శివారు కమలాపూర్ రోడ్డు వద్ద కేటాయించడం జరిగిందని , త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడి చూస్తానని మరియు గిరిజన సంక్షేమ మంత్రి అద్లూరి లక్ష్మణ్ సహకారంతో ఫిక్స్ చేస్తానన్నారు. నిజాంబాద్ రూరల్ బంజారా ప్రజలకు తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జిల్లాబంజారా భవనం నిర్మాణం ఈరోజు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. శ్రీ సంతుల సేవాలాల్ చూపిన బాటలో మనమందరం నడవాలని శాంతి అహింసా మార్గంలో సుఖ సంతోషాలతో బంజారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉపాధ్యక్షులు తారాచంద్ నాయక్, జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాబురావు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, గిరిజన సంక్షేమ అధికారి నాగారావ్ బంజారా నాయకులు జిల్లా కాంగ్రెస్ గిరిజన చైర్మన్ కెతావత్ యాదగిరినాయక్ . డిచ్పల్లి బంజారా సంఘం అధ్యక్షులు రాథోడ్ జగదీష్. శంకర్ జనరల్ సెక్రెటరీ. సుధాకర్ బంజారా సేవా సంఘం మహిళా అధ్యక్షురాలు చంగు భాయ్ కైలాస్. నిజాంబాద్ రూలర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ డిచ్చిపల్లి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు గొట్టిపాటి వాసు మాజీ సొసైటీ చైర్మన్ రామచంద్ర గౌడ్ రూలర్ మండలాల సర్పంచులు ఉప సర్పంచ్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరిజనులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బైక్ యాక్సిడెంట్ లో గాయపడిన వ్యక్తికి 5000 ఆర్థిక సహాయం

**- ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో నీ 8 వార్డ్ కు సంబంధించిన జల్లి నాగరాజు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్ గురి కావడంతో తీవ్ర గాయాల పాలై కామారెడ్డి అపెక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు గాయపడిన విషయాన్ని తెలుసుకొని వెంటనే బాధిత కుటుంబాన్ని 8వ వార్డ్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం అందించి అన్ని విధాలకు ఆదుకుంటామని భరోసా కల్పించారు ఆయన వెంట ఎడ్ల కిషన్.హఫీస్ పటేల్. రాచర్ల సంతోష్ కుమార్. డాన్స్ మాస్టర్ చక్రి తో పాటు.తదితరులు వున్నారు

## స్మశానవాటికకు భూమి విరాళం ఇచ్చిన సర్పంచ్

**సూర్య బీబీపేట**



సూర్య బీబీపేటలో మండల కేంద్రం లో శనివారం నాడు బీబీపేట్ గ్రామానికి చెందిన ఉప్పల చంద్రకళ- చిన్న మల్లేశం జ్ఞాపకార్థం వారి సోదరుడు ఉప్పల విద్యా సాగర్ - పద్మ గ్రామానికి 10 గుంటల భూమిని స్మశానవాటిక కోసం కేటాయించి గ్రామపంచాయతీ పాలకవర్గానికి శనివారం అధికారికంగా అప్పగించారు. కనీసం అంత్యక్రియలు చేయడానికి గుంట భూమి లేని వారు చాలా మంది ఉన్నారని వారిని దృష్టిలో ఉంచుకుని ఈ భూమిని విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో స్మశానవాటికలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఈ భూమి ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏదుల్ల సాద్విక - సాయినాథ్, ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్, గ్రామ సెక్రెటరీ రమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించినందుకు వారికి గ్రామ పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ముందుకు వస్తున్న ఇలాంటి సేవాభావం మరింత మందికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## బీబీపేట గ్రామసభ

**సూర్య బీబీపేట**



సూర్య బీబీపేట గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొదటి గ్రామ సభను శనివారం గ్రామ సర్పంచ్ ఏదుల్ల సాద్విక సాయినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సభలో పలు సమస్యలు తలెత్తగా మొట్టమొదటిగా ఏవైతే పరిశీలనలోకి వచ్చాయో ఆ సమస్యలను పరిష్కరించడానికి గ్రామ పంచాయితీ పాలకవర్గం పలు విధాలు తీర్మానాలు ప్రతిపాదించారు. 1, పశువైద్యశాలకు నిర్మాణానికి గ్రామ పంచాయితీకి సంబంధించిన స్థలాన్ని బిఎస్ఎన్ఎల్ పవర్ వద్ద స్థలాన్ని కేటాయించారు. 2, మటన్ చికెన్ ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు పశు వైద్యశాల పక్కన ఏర్పాటు చేశారు. 3, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పకడ్బందీ డాక్టర్ల నియామకం. 4, బాలవికాస త్రాగునీటి ప్లాంట్ ను పునరుద్ధరించడానికి తీర్మానించారు. 5,వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా పైప్ లైన్లు వేయుటకు బోర్ ఫ్లేసింగ్ వాల్స్ బిగించుటకు తీర్మానించారు. 6, పశుసంత ఏర్పాటుకు స్థలం పరిశీలన చేయాలని తీర్మానించారు. గ్రామపంచాయతీ పరిధిలో చిన్న వ్యాపారస్తుల మడిగలను ఇతరులకు పద్దెలకు ఇవ్వకుండా చర్యలు తీసుకొనుటకు తీర్మానించారు. ఇదే క్రమంలో గ్రామసభ నిర్వహణ సమయంలో మండల సుమారు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టించడానికి స్థలం కేటాయించాలని చత్రపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సర్పంచ్ కి అందజేశారు, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణ స్వామి ఆలయ నిర్మాణంకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఐసిడిఎస్, ఐకెపి,విద్యుత్, వెటర్నరీ, విద్య, ఆయా శాఖల సిబ్బంది, మాజీ ఉపసర్పంచ్ ఉప్పల సాయినాథ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎంబరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ పంపరి శివరాజ్, గ్రామ నాయకులు తేలు సత్యనారాయణ, దొంతుల శ్రీనివాస్, బావికాడి బాల నరసయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవద్దు

**సూర్య- బిక్కనూర్**

ప్రజలకు హాని కలిగించే ఫార్మా కంపెనీలకు అను మతి ఇవ్వవద్దని మండల ంలోని అయ్యవారిపల్లి పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం గ్రామం లోని స్థానిక గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేశారు. పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాల సత్యం, ఉపసర్పంచ్ స్వామి,వీడీసీ ప్రెసిడెంట్ నర్సింలు,గ్రామ నాయకులు రాజేందర్, యాదగిరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు ఉన్నారు

## ఆనందోత్సాహాల మధ్య శస్త్ర వేడుకలు

**సూర్య, హుజురాబాద్.**




హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ హర్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా శస్త్ర పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వేణుమాధవ్ మాట్లాడుతూ... హుజురాబాద్ ప్రాంతంలో నాణ్యమైన మెరుగైన విద్యను అందించే ఉద్దేశంతో పాఠశాలను ప్రారంభించామని, ఆ రీతిలో కృషి చేస్తూ పోషకుల మద్దతు పొందామన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వచ్చే విద్యా సంవత్సరం మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు

## నాగపూర్ లో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ...పిల్లల యొక్క అభివృద్ధి కొరకు వారి పైన ఎటువంటి హింస కి గురి కాకుండా చూడాలని తెలియజేయడం ,చట్టం కల్పించిన నాలుగు హక్కుల్ని కాపాడాలని శారీరక మానసిక హింసక గురి కాకుండా ప్రతి పిల్లలు ఆరోగ్యంగా ఆహ్లాదంగా ఏద గడానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని కమిటీని కోరడం జరిగింది అన్నారు,తదనంతరం సీమంతం నిర్వహించి 1000 డేస్ గోల్డెన్ డేస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది ఆ తర్వాత ఏఎల్ఎంఎస్ఈ కమిటీ ఏర్పాటు చేసి కమిటీ మద్దతు ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లష్మినారాయణ, బొమ్మిడిత నరేష్, ఓరుగంటి నవత సంపత్, రుక్సానా బేగం, పంచాయతీ కార్యదర్శి వికాస్, ఎంపి యు పి ఎస్ ప్రధానో పాధ్యాయులు రవి, అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, శ్యామల పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం మోతే గ్రామంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి భూమి పూజ చేశారు. నల్లమల గంగారెడ్డి డొల్ల సత్యం జ్ఞాపకార్థం రమేష్ రెడ్డి నల్ల గౌతంరెడ్డిలు ఇట్టి బస్టాండ్ తమ సొంత డబ్బులతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మోతే లో బస్ స్టాప్ నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా బన్నీ సక్రు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా మాలోత్ సంగ్య నాయక్ తాండ సర్పంచ్ బన్నీ సక్రును కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎన్ను కోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు.మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో మండలంలో 41 మంది సర్పంచులుండగా 35 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉన్నారు.శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుగా బన్నీ సక్రను కాంగ్రెస్ పార్టీ సర్పంచులు 35 మంది బలపర్చి ఎన్నుకున్నారని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మండల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ సర్పంచ్ కౌడ రవీందర్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరాం గోకుల్,సాయికుమార్,వివిధ గ్రామాల సర్పంచ్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

